

బోడగట్టులోని ఓ వ్యవసాయ పొలంలో చిరుత పులి జాడలను గుర్తించిన రైతులు

# మల్కిమియన్‌పల్లిలో చిరుత సంచారం

## పట్టించుకోని అటవీ శాఖ అధికారులు

**ఖిల్లాఘణపురం అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని మల్కిమియన్‌పల్లి, అలమాయపల్లి గ్రామాల మధ్యలో బోడగట్టుపై చిరుత పులి సంచరిస్తుంది. వారం కిందట వ్యవసాయ పొలాల నుంచి బోడగట్టు పైకి వెళ్తున్న దృశ్యాన్ని, గ్రామానికి చెందిన గణేష్ మరి కొంతమంది యువకులు తమ సెల్ ఫోన్ లో చిత్రీకరించి వాట్సాప్ లో పంపించారు. ఈ విషయాన్ని మండల అటవీ శాఖ అధికారులతో పాటు జిల్లా ఫారెస్ట్ అధికారికి సమాచారం ఇవ్వడం జరిగిందని ఇంతవరకు చిరుతపులిని బంధించే ప్రయత్నం చేయడం లేదని పేర్కొన్నారు. బోడగట్టును పక్కనే వసరంతాండ,సూర్యతండా ,పీర్ల తండా, నేలబండ తాండ, ఉన్నాయని గుట్ట పక్కనుండి అలామాయపల్లి నుండి మల్కిమియన్‌పల్లి, అప్పారెడ్డి సల్కలాపూర్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి ఉండడంతో బాటసారులకు చుట్టుపక్కల ఉన్న గిరిజనుల తో పాటు సమీప గ్రామాల ప్రజలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంబడే స్పందించి చిరుతపులిని బంధించే ప్రయత్నం చేయాలని లేదంటే స్థానిక అటవీ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ఆయా గ్రామాల ప్రజలు రైతులు హెచ్చరిస్తున్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల

# పరిశీలన పూర్తి చేయాలి

### మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 04 ప్రభాతవార్త :** పట్టణంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ మెట్టుగడ్డలో జరుగుతున్న డీఎస్సీ 2024 సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా సందర్శించారు. డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో, కమిటి సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. పరిశీలన పూర్తయిన వెంటనే ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. ఇప్పటి వరకు సర్టిఫికెట్ల పరిశీలనకు రాని అభ్యర్థులకు ఫోన్ ద్వారా సంప్రదించి 1:3 నిష్పత్తికి ఎంపికైన అభ్యర్థులందరూ సర్టిఫికెట్లు పరిశీలన చేసుకునే విధంగా ప్రయత్నించాలని డీఈఓకు సూచించారు. కార్యక్రమంలో డీఈఓ రవిందర్‌తో పాటు అసిస్టెంట్ డైరెక్టర్ అనసూయ, సీఎంఓ బాలుయాదవ్, భైకాని ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ సూపరింటెండెంట్ శంభుప్రసాద్ పాల్గొన్నారు.



సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి,డీఈవో రవీందర్

# జడ్చర్ల నెంబర్ 1

- ఐదేండ్లలో రూ.243కోట్ల ఆదాయం
- ప్రథమ స్థానంలో జడ్చర్ల ఎస్ఆర్‌వో
- ఉమ్మడి పాలమూరులో 12సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- గత ప్రభుత్వంలో రియల్ రంగం పరుగులు



| జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం | | |
|---|---|---|
| సంవత్సరం | డాక్యుమెంట్లు | ఆదాయం (రూ.లక్షల్లో) |
| 2023-24 | 17696 | 6549.15 |
| 2022-23 | 17055 | 5426.75 |
| 2021-22 | 18007 | 5406.67 |
| 2020-21 | 14150 | 2170.02 |
| 2019-20 | 29264 | 4813.64 |

### ఐదేండ్లుగా ఆదాయంలో నెంబర్ వన్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 12ఎస్ఆర్‌వోల్లో జడ్చర్లకు ప్రత్యేక స్థానం ఉన్నది. గత ఐదేండ్లుగా జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి రిజిస్ట్రేషన్ శాఖకు పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతున్నది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలోనే టాప్ వన్‌గా నిలిచింది. రెండో స్థానంలో మహబూబ్‌నగర్ ఎస్ఆర్‌వో ఉండడం గమనార్హం. 2020-21 ఆర్థిక సంవత్సరంలో మహబూబ్‌నగర్ నుంచి రూ.2190.19లక్షల ఆదాయం సమకూరగా, జడ్చర్ల నుంచి రూ.2170లక్షల ఆదాయం సమకూరింది. 2021-22, 2022-23,2023-24 మూడు ఏండ్లలో వరసుగా జడ్చర్ల ఎస్ఆర్‌వో టాప్ వన్ ఆదాయం తెచ్చిపెట్టింది.




**మహబూబ్‌నగర్ బ్యూరో (జడ్చర్ల) అక్టోబర్4, ప్రభాతవార్త:** ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయం తెచ్చిపెట్టే శాఖల్లో ఎక్సైజ్, రిజిస్ట్రేషన్,మున్సిపల్ శాఖలు ముందు వరుసలో ఉంటాయి. ఉమ్మడి పాలమూరులో 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా జడ్చర్ల ప్రథమ స్థానంలో నిలుస్తూ వస్తున్నది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి మంచి రిజిస్ట్రేషన్లు జరగడంతో గత ఐదేండ్లుగా ముందు వరుసలో ఉంటున్నది. 2019 మార్చి నుంచి 2024 మార్చి వరకు రిజిస్ట్రేషన్ శాఖకు రూ.243కోట్ల ఆదాయం రావడం విశేషం.

### హైదరబాద్‌కు చేరువలో..

జడ్చర్ల హైదరాబాద్‌కు చేరువలో ఉండడం అక్కడ రియల్‌ఎస్టేట్ రంగం ఊపందుకోవడానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా కేంద్రంగా ఉండడం, రెండు జాతీయ రహదారులు ఉండడం, ప్రత్యేక సెజ్ ఏర్పాటుతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు సైతం జడ్చర్లలో వేలాదిగా ఆశ్రయం పొందుతున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కేవలం 60కి.మీటర్లు గంట వ్యవధిలోనే చేరుకునేలా అవకాశం ఉంటుంది. గత పదేండ్లలోనే ఊహించని విధంగా జడ్చర్లలో రియల్ రంగం ఊపందుకున్నది. పదేండ్ల కిందట రూ.2వేల గజం ఉన్న జాగా ప్రస్తుతం రూ.20వేల గజం ఉండడం గమనార్హం. రెండు, మూడు లక్షలకు ఎకరా పొలం దొరికే రోజుల నుంచి నేడు ఉమ్మడి జిల్లాలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా రూ.30నుంచి రూ.40లక్షలు లేనిదే ఎకరా పొలం దొరకడం లేదంటే ఆశ్చర్యం పోవాల్సిన అవసరం లేదు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- కలెక్టర్ సంతోష్‌తో కలిసి చెరువుల్లో చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే

**గద్వాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మత్స్యకారుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపల పెంపకానికి ప్రోత్సహిస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంగాల చెరువు నందు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి చేప పిల్లలను రిజర్వాయర్ లో వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం 65,400 చేప పిల్లలను వదలడం జరిగిందని, ఈ చేప పిల్లలలో కట్ల, బొచ్చు, శీలావతి, మృగలు వంటి నాలుగు రకాల చేపలు ఉన్నాయని తెలిపారు. ఈ చేపలు స్థానిక మత్స్యకారులకు ముఖ్యమైన వనరులను అందించడం ద్వారా, మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయడం జరగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వంద శాతం రాయితీ పై మత్స్యకారులకు చేపపిల్లలకు సరఫరా చేసిందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే, మన రాష్ట్రంలో నదులు, సముద్రాల శాతం తక్కువగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఉన్న నీటి వనరులను సమర్ధంగా ఉపయోగించుకొని అన్నారు. ఈ విధానంలో అన్ని చెరువులను అభివృద్ధి, చేసి చేప పిల్లలను పెంచేందుకు అనుకూలమైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ సూజాత, అసిస్టెంట్ డైరెక్టర్ షకీలా భాను పాల్గొన్నారు.



సంఘాల చెరువులో చేపపిల్లలను వదులుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే బండ్ల

# సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు అందజేయాలి
- ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వద్దు
- పైలట్ ప్రాజెక్టు వార్డులో సర్వేను పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి



జడ్చర్ల మున్సిపాలిటీలోని 24వ వార్డులో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 04 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సభ్యుల వివరాల సేకరణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఇంటింటి సర్వేను తప్పిదాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ 9వ వార్డులో జడ్చర్ల నియోజకవర్గం జడ్చర్ల మున్సిపాలిటీ 24వ వార్డులో, జడ్చర్ల మండలం అల్వాన్‌పల్లిలో జరుగుతున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఫ్యామిలీ డేటా బేస్ ఆధారంగా అధికారులు నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, నమోదు కాని పేర్లు నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా సేకరించాలని అన్నారు. నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా డిజిటల్ సర్వే నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ సొంటే రాజయ్య, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

పీయూలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

4

# డయాబెటిస్ పరీక్షలు చేయించుకోవాలి

### వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

### అప్పాయపల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా డయాబెటిస్ పరీక్షలు

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 04 ప్రభాతవార్త :** 30 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ ర్యాండం బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం అప్పాయపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న డయాబెటిస్ వైద్య పరీక్షల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం పైలేట్ ప్రాజెక్టుగా ఒకే గ్రామాన్ని తీసుకున్నప్పటికీ త్వరలో మరో వంద గ్రామాల్లో డయాబెటిస్ పరీక్షలు ప్రారంభించి డయాబెటిస్ సమస్య ఉన్న ప్రతి ఒక్కరికీ సరైన మందులు ఉచితంగా అందించాలని డిప్యూటీ డి.యం.అండ్ హెచ్ ఒ సాయినాథ్ రెడ్డి ని ఆదేశించారు. తినక ముందు ఒకసారి, తిన్న తర్వాత మరోసారి ర్యాండంగా రక్త పరీక్షలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 30 సంవత్సరాల వయస్సు దాటిన వారందరికీ డయాబెటీస్ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న వనపర్తి మున్సిపాలిటీ 10వ వార్డు, అంజనగిరి గ్రామ పంచాయతీలలో సర్వే త్వరగా పూర్తి చేయాలని బృంద సభ్యులను ఆదేశించారు. ఉదయాన్నే అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, తహశీల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీఓ పి.రాఘవ, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ రాంచందర్ రావు, పరిమళ కలెక్టర్ వెంట ఉన్నారు.



అప్పాయపల్లి గ్రామంలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపి డికె అరుణ

# జోగులాంబ రైల్వే హాల్టును అభివృద్ధి చేస్తున్నాం

- పార్టీలకతీతంగా ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవాలి
- ప్రసాద్ స్కీం భక్తులకు ఒకవరం
- దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి
- ఎంపి డికె అరుణ

**ఇటిక్యాల, అక్టోబరు 4 ప్రభాతవార్త :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగు లాంబ దేవి అమ్మవారి ఆశీస్సులతో, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆశీస్సులతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. శుక్రవారం జోగుళాంబ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడంతో ఎంపి బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన, చండీహోమం, పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవ శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధికి పార్టీలకతీతంగా అభివృద్ధి చేసు కోవాలని తెలిపారు. శుక్రవారం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం చేయడం జరిగిం దని పాలకమండలి బాల బ్రహ్మేశ్వరస్వామి జోగులాంబ ఆశీస్సులతో ఆలయాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. జోగులాంబ రైల్వే హాల్ట్‌లో పనులు పూర్తయితే త్వరలోనే అన్ని రైళ్ల రాకపోకలు నిలపడం జరుగుతుందని తెలిపారు. జోగులాంబ దేవి బాల పరమేశ్వరస్వామి వార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు జోగులాంబ రైల్వే హాల్టు ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాజగోపాల్, అధికార ప్రతినిధి మల్లయ్య, వినీత్, శరత్‌బాబు ఉన్నారు.

# వివరాలు పక్కాగా నమోదు చేయాలి

- అంగన్‌వాడీ కేంద్రానికి విద్యార్థులు అధిక శాతం హాజరయ్యేలా చూడాలి
- ఇంటింటి సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ బదావత్ సంతోష్

**వెల్దండ, అక్టోబర్ 04 ప్రభాతవార్త:** కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. వెల్దండ మండలంలోని కంటోనిపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామ పరిధిలో కేశమోని పెంటమ్మ, జావాజీ నాగమ్మల ఇండ్ల వద్ద కొనసాగుతున్న డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను కలెక్టర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పెంటమ్మ, నాగమ్మల యజమానుల ఇంటి వివరాల నమోదును ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా పోయినా డేటా బేస్‌లో పరిశీలన చేశారా అని టీమ్ లీడర్‌ను అడిగారు. డేటా బేస్‌లో పేర్లు ఉన్న వారికి ఫారం-1లో పేర్లు నమోదు చేసుకొని డేటా బేస్‌లో పేర్లు లేని వారి వివరాలు ఫారం-2లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను నమోదు యజమానులు చెప్పే వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు. ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని పెంటమ్మను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ ఫ్యామిలీ డేటా బేస్ ఆధారంగా అధికారులు సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా పొందుపర్చాలన్నారు. ఇంటి నెంబరు, చిరునామా, కుటుంబ యజమాని ఎవరు, ఇతర కుటుంబ సభ్యులకు యజమానితో గల సంబంధం వంటి వివరాలను పక్కగా సేకరించాలని సూచించారు. నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా నూటికి నూరు శాతం డిజిటల్ సర్వే నిర్వహించారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుంచి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకొని గడువు లోపు పైలేట్ సర్వేను పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి

మిగతా4లో..



సర్వేను తనిఖీ చేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

## తహసీల్దార్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్



ఆత్మకూర్ తహసీల్దార్ చాంద్ పాషాను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

**ఆత్మకూర్ అక్టోబర్ 04 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలానికి నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన షేక్ జాన్ పాషా ని శుక్రవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ ప్రత్యేకంగా కలిసి ఘనంగా సన్మానం నిర్వహించారు. మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను అంతేకాకుండా మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి ఇందుకు తహశీల్దార్ అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని అందుకుగాను మున్సిపల్ పాలకవర్గం తరపున తాము సంపూర్ణ సహాయ సహకారాలు అందించినట్లుగా చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి తదితరులు తహశీల్దార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మండల రామకృష్ణ, గడ్డమీది శ్రీనివాసులు ,ముదిరాజ్ ప్రభుత్వం ,బేగం చెన్నయ్య తదితరులతో పాటుగా పలువురు మున్సిపల్ పాలకవర్గం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ ప్లాట్లను క్రమబద్దీకరించుకోవాలి

**ఉప్పునుంతల, అక్టోబరు 04 ప్రభాతవార్త :** 2020 ఆగస్టు 26కు ముందు అనుమతి లేని లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారు తమ ప్లాట్లను క్రమబద్దీరణ చేసుకోవాలని మండల పంచాయతీ అధికారి నారాయణ తెలిపారు. శుక్రవారం మండల పంచాయతీ అధికారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని వెల్టూరు, ఉప్పునుంతల, కంసానిపల్లి, మామిళ్లపల్లి, పిరట్వాన్‌పల్లి, రాయిచేడ్, అయ్యవారిపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన లే అవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసి ఎల్ఆర్ఎస్‌కు దరఖఖాస్తు చేసుకున్న వవారు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి కొనుగోలు చేసిన ప్లాట్ డాక్యుమెంట్, ఈసీ తదితర అవసరమైన పత్రాలను సమర్పించి ఈ నెలాఖరులోపు తమ ప్లాట్లను క్రమబద్దీకరించుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎల్‌ఓసి పత్రం అందజేత

**నారాయణపేట టౌన్, అక్టోబరు 04 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పర్ణికరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం సివిఆర్ భవన్‌లో ఎల్‌ఓసి పత్రాలను ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. దామరగిద్ద మండలం కంసాన్‌పల్లికి చెందిన మంగు చంద్రప్ప అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో ఉండడంతో బ్రెయిన్ సర్జరీ చేయాలని డాక్టర్లు చెప్పగా విషయాన్ని గ్రామ నాయకులు, కుటుంబీకులు ఎమ్మెల్యే



ఎల్‌ఓసిని అందజేస్తున్న ఎమ్మెల్యే

పర్ణికరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. విషయంపై స్పందించిన ఎమ్మెల్యే రూ. 2,50,000 ఎల్‌ఓసి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా కాన్‌కుర్తి గ్రామం బొవ్వాల అనంతప్ప మోకాళ్లకు సంబంధించి అత్యవసర చికిత్స నిమిత్తం రూ. 75 వేల ఎల్‌ఓసి అందజేశారు. అదేవిధంగా కాన్‌కుర్తి గ్రామం బొవ్వల అనంతప్ప మోకాళ్లకు సంబంధించి అత్యవసర చికిత్స నిమిత్తం 75 వేల ఎల్‌ఓసి పత్రాన్ని అందజేశారు. ఎల్‌ఓసి పత్రం అందించిన వారిలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్‌గౌడ్ వెంకటప్పతో పాటు తదితరులు ఉన్నారు.

## మహాలక్ష్మి అలంకరణలో వాసవిమాత దర్శనం...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 04 ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు శనివారం వాసవీమాతను మహాలక్ష్మి అలంకరణలో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు హరిబాబుమాట్లాడుతూ ఆలయంలో అత్యంత వైభవోపేతంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9 రోజుల పాటు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలను శ్రీనివాస సిండికేట్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో



మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాల ప్రదోష పూజ సహస్ర పారాయణం, కుంకుమార్చన అనంతరం సాయి లహరి కూచిపూడి భరతనాట్యం కళాక్షేత్ర నిర్వాహకులు పోలోజు సత్యం ఆధ్వర్యంలో భరతనాట్యంతో పాటు జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శిగా కాద్రు తమ్మప్ప

**కృష్ణ, అక్టోబరు 04 ప్రభాతవార్త :** తెలంగాణ ముదిరాజ్ యువత విభాగం నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాద్రు తమ్మప్ప నియామకమైనట్లు ఆసంఘం జిల్లా అధ్యక్షులు గాసం నరసింహ ముదిరాజ్ శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని ముడుమాల్ గ్రామానికి చెందిన కాద్రు తమప్ప నియామక పత్రాన్ని మక్తల్ నియోజకవర్గం ఎమ్మె



కార్యదర్శిగా కాద్రు తమ్మప్పను సన్మానిస్తున్న దృశ్యం

ల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా శుక్రవారం అందజేసినట్లు జిల్లా గాసం నరసింహ తెలిపారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ యూత్ జిల్లా కార్యదర్శిగా తనపై విశ్వాసం వమ్ము చేయకుండా సామాజిక వర్గం అభివృద్ధి కొరకు పాటుపడాలని ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారన్నారు. కాద్రు తమ్మప్ప మాట్లాడుతూ ముదిరాజ్ ఐక్యతకు పాటు పడుతూ తనవంతు జాతి ప్రజలు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైంది...

### మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి, అక్టోబర్ 04 ప్రభాతవార్త:** సూర్యలత కాటన్‌మిల్లు కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సూర్యప్రకాష్‌రావు కార్మిక పక్షపాతి అని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తిలక్‌నగర్‌లో కాటన్ మిల్లు అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన సూర్యప్రకాష్ రావును ఘనంగా సన్మానించారు.



సూర్యప్రకాష్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు పర్యాయాలు వరుసగా కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిరంతరం కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. కాబట్టి కార్మికులు సూర్యప్రకాష్‌కు పట్టం కట్టారన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీకి పతనం ప్రారంభమైందన్నారు. కార్మికులను ప్రలోభాలకు గురి చేసిన కూడా కాంగ్రెస్ అనుబంధ సంఘ అభ్యర్థి ఓటమిని చూస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని ఉప్పల వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షులు దారమోని గణేష్, యూత్‌వింగ్ అధ్యక్షులు వట్టెపు కిశోర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భగత్‌సింగ్, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బీఆర్ఎస్వీ కల్వకుర్తి ఉపాధ్యక్షులు నాగరాజు, కృష్ణ, శ్రీశైలంయాదవ్ తదితరులు ఉన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి...

**- క్షేత్ర స్థాయిలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్... - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**వెల్దండ, అక్టోబర్ 04 ప్రభాతవార్త:** ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. లేఔట్ రెగ్యులేషన్ స్కీమ్‌లో భాగంగా గతంలో ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకున్న మహమ్మద్ రషీద్ ప్లాట్లను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. వెల్దండ మండల కేంద్రంలోని ఇంపీరియల్ హోమ్ న్యూ కాలనీ పరిధిలోని సర్వే నెంబర్లు 714,715,716,667,668లోని ప్లాటు నెంబర్లు 30,35ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పంచాయతీ సెక్రటరి గిరి ప్లాటు వివరాలు, ఈసీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధరఖాస్తు చేసుకున్న యజమాని స్థల డాక్యుమెంట్లను, ప్లాట్ విస్తీర్ణం రోడ్డు హద్దులను కలెక్టర్ పరిశీలించారు. పర్యవేక్షణ బృందాల అధికారులు తమ మొబైల్ ద్వారా నమోదు చేసే వివరాల ప్రక్రియ



ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత ధరఖాస్తులను అధికారులందరు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన ధరఖాస్తుల్లో న్యాయబద్ధంగా ఉన్న ధరఖాస్తులను వెంటనే ఆమోదించాలని సూచించారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా యుద్ధ ప్రతిపాదికన ధరఖాస్తులను పరిశీలించి అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన ధరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, అధికారులు, ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలుగా వివరాలను న్యాయపరమైన చిక్కులను జాగ్రత్తగా పరిశీలించి ధరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనివాస్, వెల్దండ తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీఓ లక్ష్మణ్, నీటి పారుదల శాఖ ఏఈ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడండి మున్సిపల్ చైర్మన్...

**ఆత్మకూర్ అక్టోబర్04 ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి ఒక్కరూ ఒక చెట్లను పెంచి తమ పక్కవారి చేత కూడా చెట్లు పెంపొందింపజేసి పర్యావరణాన్ని కాపాడేందుకు తోడ్పాటును అందించాలని ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు విజ్ఞప్తి చేశారు. ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని పలు మున్సిపల్ వార్డులలో విస్తృతంగా పర్యటించి పచ్చదనం పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కోడళ్ళలో మురుగునీరు చేరి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని తద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని వారు సూచించారు. పరిశుభ్రతను తాము పాటించడమే కాకుండా పక్కవారి చేత చెట్లను పెంపొందింపజేసి పచ్చదనం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ తమ వంతు తోడ్పాటు అందించాలన్నారు. అంతేకాకుంబా పట్టణంలోని ప్రధాన మార్గాలలో



ఆత్మకూరులోని ప్రధాన వీధిలో మురుగు కాల్వలను శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్

చెత్తచెదారం పారవేయడాన్ని ఇప్పటికైనా ప్రజలు మానుకోవాలని చెత్త సేకరించినందుకు మున్సిపల్ పాలకవర్గం చేస్తున్న ప్రయత్నాలకు మున్సిపల్ సిబ్బందికి సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు అశ్విని ,కుమార్ ,మహేశ్వరి ,గడ్డమీద శ్రీనివాసులు ,ముదిరాజ్ నాగలింగేశ్వర్ రెడ్డి ,పోషణ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ మాత ఆలయంలో లలితా దేవిగా కొలువుదీరిన అమ్మవారు

**మక్తల్ టౌన్, అక్టోబరు 04 ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవిమాత లలితదేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఉదయం గణపతి ప్రార్థన సాయంత్రం సామూహిక కుంకుమార్చన బతుకమ్మలను ప్రతిఇంటి నుంచి అంగరంగ వైభవంగా తయారు చేసుకుని ఆలయంలో మహిళలు, చిన్నారులు, ఆటపాటలతో దాండియా నృత్యాలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో దేవాలయ ప్రాంగణం మొత్తం మారుమ్రోగింది. అనంతరం భజన భక్తులు భజనలతో పాటలు పాడుతూ వారితో పాటు వచ్చిన భక్తులు శ్రద్ధతో, భక్తితో భజనలు చేశారు. ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు తీర్చుకుంటున్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా అమ్మవారు కొలువై ఉన్నారని, అమ్మవారు ఇక్కడ వచ్చి స్వయంగా కొలువై ఉన్నారని ఈ క్షేత్రం ఎంతో పవిత్రమైనదని ఇక్కడ ఏదైనా కోరిక కోరుకుంటే ఖచ్చితంగా నెరవేరుతుందని ప్రజల నమ్మకం, సాయంత్రం అమ్మవారు గరుడ వాహనంపై దర్శనమిచ్చారు. పూజ కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వచ్చిన భక్తులకు అల్పాహారం వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, పట్టణ ప్రజలు, భక్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



లలితాదేవి అవతారంలో అమ్మవారు

## శ్రీ కురుమూర్తి దేవస్థానం పాలకమండలి ఏర్పాటు..

### పాలక మండలి సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్నచింతకుంట, అక్టోబరు 04 ప్రభాతవార్త :** జిల్లాలో పేరుగాంచిన దేవాలయాలలో ఒకటైన శ్రీ కురుమూర్తిస్వామి దేవస్థాన నూతన పాలకవర్గాన్ని ఏర్పాటుకు ప్రభుత్వ సిఫార్సు మేరకు 14 మంది సభ్యులతో నూతన కమిటి ఏర్పాటు చేస్తూ దేవాదాయ శాఖ జిఓ జారీ చేసింది. నూతన పాలకవర్గంలో గౌని గోవర్ధన్‌రెడ్డి, ఏ. భారతి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శేఖర్, భాస్కరాచారి, నాగరాజు, రాఘవేంద్ర, బోయ కమలాకర్, గౌనిరాము, వన్నాడ గోపాల్, చక్రవర్ధన్‌రెడ్డి, బాదం వెంకటేశ్వర్లు. ఎం.రాములుతో కూడిన జాబితా విడుదల చేశారు. ముచ్చింతలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌని గోవర్ధన్‌రెడ్డికి దేవస్థాన చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉందని సమాచారం. శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన నూతన పాలకవర్గం ఏర్పాటు చేస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ జిఓ జారీ చేసిందని ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి తెలిపారు.



నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే

**నూతన పాలకవర్గ సభ్యులకు సన్మానం...** మండలంలోని దమగ్నాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. దేవస్థాన నూతన పాలకవర్గ సభ్యులుగా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డికి నూతన పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలకమండలి సభ్యులు ఆధ్యాత్మిక చింతనతో పని చేయాలని, శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన ప్రతిష్టకు భంగం కలిగించకుండా పని చేయాలని నూతనపాలక మండలి సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు.

## ఉత్సవాల్లో భాగంగా శ్రీగాయత్రీదేవికి ఘనంగా పూజలు

**ఉప్పునుంతల, అక్టోబరు 04 ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం శ్రీ గాయత్రీదేవికి ఘనంగా పూజలు చేశారు. మండలంలోని కంసానిపల్లి, ఉప్పునుంతల కేదారేశ్వర ఆలయం, బిసి కాలనీ, వెల్టూరు, పెనిమిళ్ళ, తాడూరు, లక్ష్మాపూర్ తదితర గ్రామాల్లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ గాయత్రిదేవిగాఅమ్మవవారిని అలంకరించి, ఆరెంజ్ రంగు వస్త్రం ధరించి. గులాబీ పూలతో పూజలు చేశారు. అల్లపు గారెలు, నువ్వుల పిండి, పులిహోర, వడపప్పు,పానకం, నైవేద్యం సమర్పించారు. ఆయా గ్రామాలలో అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారిని దర్శించుకుని భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**మార్కండేయ ఆలయంలో...** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చింది. గంజి జగదీష్, మహేష్, మాకం వెంకటేష్ దంపతుల మూల విగ్రహానికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చన చేసి, రంగు రంగుల పూలతో బొడ్డెమ్మలను తెరిచి బతుకమ్మ ఆడారు. అనంతరం భక్తులు హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, ధనరాజు, రాములు, వేణు, నారాయణ, నరసింహ, మల్లయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు శకుంతల, గీత, హైమావతిలు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయంలో

## పూజలు చేసిన శ్రీశ్రీశ్రీ దివ్యజ్ఞానానందగిరి స్వామి

### శ్రీ పుష్పాండజ మహర్షి ఆశ్రమం పీఠాధిపతులు

**పెబ్బేరు అక్టోబర్ 04 ప్రభాతవార్త :** పెబ్బేర్ మున్సిపల్ పరిధిలోని తొగుట వీర క్షత్రియ సేవా సంఘం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి నవరాత్రుల సందర్భంగా ఆలయానికి శుక్రవారం రోజు శ్రీశ్రీ పుష్పాండజ మహర్షి ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జ్ఞాన నందగిరి స్వామి దేవాలయం సందర్శించి భక్తులకు సందేశం ఇచ్చారు. స్వామి వారు అమ్మవారికే ప్రత్యేకించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు సందేశం ఇచ్చి ఎవరన్నా తల్లిదండ్రులు



భక్తులకు సందేశాన్నిస్తున్న స్వామి



అమ్మవారికి ప్రత్యేకంగా హారతిస్తున్న దివ్యజ్ఞానానందగిరి స్వామీ

లేని విద్యార్థులు తమ ఆశ్రమాన్ని సంప్రదిస్తూ వారి చదువులు నాలుగో తరగతి నుంచి మా ఆశ్రమంలోని చదివిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొగుట విరక్షత్రియా సేవా సంస్థలు పెద్ద మొత్తంలో పాల్గొని పూజా కార్యక్రమాలు విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

**పెబ్బేరు అక్టోబర్ 04 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత, జన హృదయ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పెబ్బేరు పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన పెబ్బేరు పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు... కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనం రాములు, మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ ,సాయినాథ్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, మేకల సుమతి ఎల్లస్వామి,మజీద్, గొడుగు శాంతన్న,వెంకటయ్య గౌడ్, విశ్వరూపం పెబ్బేరు పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, ఎస్ఎన్ఆర్ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి..



షాపును ప్రారంభించిన దృశ్యం

**రాజాపూర్, అక్టోబరు 04 ప్రభాతవార్త :** యువత తాము ఎంచుకున్న రంగంలో స్వశక్తితో ఎదుగుతూ సమాజంలో రాణించాలని మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా మండల కేంద్రానికి చెందిన నరేష్ నూతనంగా నెలకొల్పిన తిరుమల ఫుట్‌వేర్ షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువత ఎంచుకున్న రంగంలో రాణించినప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. అంతకు ముందు నూతన షాపును ప్రారంభించేందుకు విచ్చేసిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలను, మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులను ఫుట్‌వేర్ యజమాని నరేష్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

### స్త్రీ వైద్య నిపుణులు గీతా విశ్వనాథ్



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 04 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సంస్కృతి సంప్రదాయమైనా పండుగలను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం బ్రాహ్మణవాడిలో ప్రతిష్టించిన దుర్గామాత శుక్రవారం బ్రాహ్మణవాడిలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం దగ్గర డా.గీత విశ్వనాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కార్తీక్, సత్తిరెడ్డి, తిరుమలేష్, అంబరేష్, డగే నవీన్ కళ్యాణ్, దినేష్‌తో పాటు కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, అక్టోబరు 04 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థల చైర్మన్ మహ్మద్ రియాద్ శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా వారు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను మహబూబ్‌నగర్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, ప్రవీణ్, గ్రంథాలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధనలక్ష్మి దేవీ అలంకరణలో వాసవీమాత...

**వెల్దండ, అక్టోబర్ 04 ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలోని బుధ వారపేట ఆంజనేయస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గమాత వద్ద ప్రత్యేక పూజలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం వాసవీమాతను ధనలక్ష్మి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



అమ్మవారి పూజల్లో పాల్గొన్న మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులు

అమ్మవారికి బాదం పాండు సక్కుబాయి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన, సాహస్రనామావాళి పటించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సింగిల్‌విండో డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్యగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య పూజల వల్ల శుభ ఫలితాలు దక్కుతాయని, ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్ట వెంకటయ్యగౌడ్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుల పూరి అనిల్, ప్రధాన కార్యదర్శి బిక్కుమండ్ల రాజు, కోశాధికారి పాలాది సంతోష్, సంఘ నాయకులు మిర్యాల రాజయ్య, పూరి వజ్రలింగం, జూలూరి ఈశ్వరయ్య, అలంపల్లి కృష్ణ, జూలూరి బాలస్వామి, ఉప్పుల సంతోష్, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

### అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ యాదవ్

**తెల్కపల్లి, అక్టోబరు 04 ప్రభాతవార్త :** అందరం కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దామని కోనేరు సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనూరు సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయడం చట్ట ప్రకారం నేరమని బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వారికి తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా చైల్డ్‌లైన్ 1098కి పోలీస్ శాఖ 100కు కోనేరు సంస్థ వారికి గ్రామ కార్యదర్శికి, తహసిల్దార్‌కు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఓ, బిబిఎ, హెల్ప్‌లైన్ నంబర్ 18001027222 వారికి, అంగన్‌వాడి వర్కర్లకు, పాఠశాల వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజా ప్రతినిధులకు తక్షణమే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్‌తో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పజలకు అవగాహన కల్పిస్తున్న కోనేరు సంస్థ నిర్వాహకులు

### బీచుపల్లిలో పూజలు చేసిన జోగులాంబ

## ఆలయ కమిటి సభ్యురాలు జోగుల సరస్వతి

**ఇటిక్యాల, అక్టోబరు 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ పంచాయతీకి చెందిన జోగుల సరస్వతి శుక్రవారం జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయ కమిటి సభ్యురాలిగా ఆలయంలో ఈఓ పురంధర్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో పదవి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మండల పరిధిలోని బీచుపల్లి ఆలయాన్ని దర్శించుకుని ఆంజనేయ స్వామి ఆలయంలో జోగులాంబ ఆలయ కమిటి సభ్యురాలు జోగుల సరస్వతి, అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయంలో పూజలు చేసిన జోగులాంబ
ఆలయ కమిటి సభ్యురాలు జోగుల సరస్వతి దంపతులు

## జానంపేటలో ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**మూసాపేట, అక్టోబరు 04 ప్రభాతవార్త :** మండలంలోని జానంపేట గ్రామంలో శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి గ్రామంలో పర్యటించి మహిళలు బతుకమ్మలతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో నీటి సరఫరా, కరెంటు సమస్యల గురించి తెలుసుకున్నారు. ఎస్‌ఎఫ్‌సి నిధులు రూ. 1,80,000 లను విడుదల చేయగా గ్రామస్తులు పశువుల దవాఖాన చౌరస్తాలో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు మండల నాయకులతో కలిసి ఐమాక్స్ లైటును ప్రారంభించారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని సహాయ సహకారాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బొడ్డి వెంకటేష్, బోయరవి, సుధాకర్‌రెడ్డి, కృష్ణయ్య, మాజీ సర్పంచ్‌లు శివరాములు, వెంకటయ్య, చెన్నమ్మ, సీనియర్ నాయకులు అచ్యుతరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎన్. తిరుపతయ్యగౌడ్, రామకుమార్, యువ నాయకులు, సూర్యప్రకాష్, ఎన్.లక్ష్మణ్, కటికె రాము పాల్గొన్నారు.



ఐమాక్స్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

### జోగులాంబ ఆలయ కమిటీ

## చైర్మన్ కమిటి సభ్యులుగా ప్రమాణ స్వీకారం

### చైర్మన్‌గా కొంకల నాగేశ్వర్‌రెడ్డి ప్రమాణం

**ఇటిక్యాల, అక్టోబరు 04 ప్రభాతవార్త :** అలంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయ కమిటి చైర్మన్‌గా ఉండేపల్లి మండలం కొంకల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిపి నాగేశ్వర్‌రెడ్డిని కమిటి సభ్యులు చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అనంతరం ఆలయంలో పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసిసి కార్యదర్శి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ పురంధర్‌కుమార్ సమక్షంలో చైర్మన్‌గా నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులుగా జయరాముడు, జగన్మోహన్ నాయుడు, నాగశిరోమణి, జోగుల సరస్వతి, చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, జగదీశ్వర్‌గౌడ్, గోపాల్, సురేంద్రస్వామి, వెంకటేశ్వర్లు, పులెందర్, ఆలయ కమిటి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రమాణ స్వీకారానికి నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిచ్చారు.



చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఆలయ ఈఓ పురంధర్‌కుమార్

# యువత ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి: కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 04 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో 31 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరేన్స్ హాల్లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో పెరుగుతున్న ఓటర్ల దృష్ట్యా ,ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రం ఓటరు ఇంటి నుండి 2 కిలోమీటర్లకు ఎక్కువ దూరం ఉన్న వాటిని పరిశీలించి 31 కొత్త పోలింగ్ కేంద్రాలు, 6 లొకేషన్ మార్పులు, కొన్ని పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ఇందులో వనపర్తి నియోజకవర్గంలో 20 కొత్త పోలింగ్ కేంద్రాలు, దేవరకద్ర లో 4, మఖ్తల్ నియోజకవర్గంలో 1, కొల్లాపూర్ నియోజకవర్గంలో 6 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలిపారు. కొత్త పోలింగ్ కేంద్రాలు,స్థల మార్పు పై గూగుల్ ఎర్త్ ,చిత్ర పటలం ద్వారా చూపించారు. ఏమైనా అభ్యంతరాలు, మార్పు చేర్పులు ఉంటే చెప్పాలని రాజకీయ పార్టీల ఆమోదంతో ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ కు పంపనున్నట్లు తెలియజేశారు. స్పందించిన పార్టీల ప్రతిపాదనలు స్థానికంగా కొన్ని పోలింగ్ కేంద్రాల మార్పుకు సిఫారసు చేశారు. టీచర్స్ కాలని, ఆర్టీసి కాలనిలో కొంత మంది ఓటర్లకు దూరం అవుతుందని, దూరం అవుతున్న వారికి సమీప పోలింగ్ కేంద్రానికి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందించిన కలెక్టర్ మార్పు పైపరిశీలిస్తానని తెలిపారు. జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అవుతున్న యువత పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కొత్త ఓటర్ల దరఖాస్తులు, తొలగించాల్సిన ఓటర్ల దరఖాస్తులు, మార్పు చేర్పుల దరఖాస్తు వివరాలు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల పై రూపొందించిన తుది ఓటరు జాబితా ఇప్పటికే ప్రచురించి అన్ని గ్రామ పంచాయతీల్లో,ఎంపీడీఓ కార్యాలయాల్లో ఉంచడం జరిగిందన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరించి తుది జాబితా ప్రకటించడం జరిగిందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఒక ప్రతిని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి,ఈ సెక్షన్ సూపరిండెంట్ కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుండి వెనాచారి, బి.ఆర్.ఎస్ సయ్యద్ జమిల్ , బిజెపి నుండి కుమార స్వామి , యం.ఐ.యం నుండి రహీం, సి.పి.యం నుండి యం.డి జబ్బార్, డి టి లు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

### అత్యంత వైభవోపేతంగా కొనసాగుతున్న

# దేవీ శరన్నవరాత్రోత్సవాలు...

**- 2వ రోజు ధనలక్ష్మి అలంకరణలో వాసవీమాత**

**కల్వకుర్తి, అక్టోబర్ 04 ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కల్వకుర్తి పట్టణంలో అంగరంగా వైభవంగా కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 2వ రోజు శనివారం పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వాసవీమాతను ధన లక్ష్మి మాతగా అలంకరించారు. రూ.20లక్షల నగదుతో అమ్మవారిని ఎంతో దేదీవ్యమానంగా అమ్మవారిని అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలకు హాజరయ్యారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమై దేవతా మూర్తులకు అభిషేకాలు, దంపతులచే ప్రత్యేక కుంకుమార్చనలు, పూజలు నిర్వహించారు. భగవత్‌గీత, విష్ణు సహస్రనామ, పారాయణాలు, మధ్యాహ్నం పెద్ద మంగళహారతి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్‌కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, మరియు ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

### వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ

# ఫలితాలు విడుదల చేయడం అన్యాయం..

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్ప

**నారాయణపేట టౌన్, అక్టోబరు 04 ప్రభాతవార్త :** వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ , ఎంఎస్‌పి జిల్లా నాయకులు కర్రెప్పమాదిగ, గుడిసె వెంకటయ్య మాదిగ అన్నారు.మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశం మేరకు జిల్లా హెడ్‌క్వార్టర్స్ అంబేద్కర్ కళాభవన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, అన్ని అనుబంధ సంఘాల జిల్లా సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అంటే మాదిగలను విస్మరించడమే అన్నారు. ఆగస్టు 1 నాడు సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్ట్రాలు అనుకోవచ్చు అని తీర్పు ఇచ్చిన కమీటీల పేరిట కాలయాపన చేస్తూ మాదిగలను వంచిస్తున్నాడన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తీర్పు వచ్చిన తర్వాత మందకృష్ణ మాదిగ కంటే ముందు సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ చేసే మొదటి ముఖ్యమంత్రి నేను అంటే మాదిగలు నమ్మి రెండు నెలలు ఎదురు చూశామని అయినా ఇంకా రేవంత్‌రెడ్డి మాదిగలను మోసం చేసే ప్రయత్నం చేస్తూనే ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అశోక్‌మాదిగ, దినేష్ మాదిగ, సంజీవ్ మాదిగ, పరశురాం మాదిగ, మండల నాయకులు ఆనంద్ మాదిగ, సునిల్ మాదిగ, హన్మంతురావు మాదిగ, వెంకటప్ప మాదిగ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందాలి

**బిజినేపల్లి, అక్టోబరు 04 ప్రభాతవార్త :** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంట తీసుకునేందుకు అనువైన అధిక సాంద్రత పద్ధతి ప్రాముఖ్యత ఎంతో అవసరమని కెవికె కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అధిక సాంద్రత పత్తిసాగు యాజమాన్యంపై పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డా.టి. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తిసాగు చేయడం వల్ల పంట ఒకేసారి పక్వానికి వచ్చి పంటకాలం తగ్గుతుందని తెలిపారు. రెండవసారి పంటను సాగు చేసుకోవచ్చని అందుకనుగుణంగా మన ప్రాంతంలో నేలలు ఈ పద్ధతిలో సాగుకు అత్యంత అనువైనవని సూచించారు. ఏడిఎ వాసు మాట్లాడుతూ జిల్లాలో సాగవుతున్న పంట సరళి ప్రధాన పంటల్లో ప్రస్తుతం చేపట్టాలల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. రైతులు పంట వైవిధ్యం పాటించాలని సూచించారు. కీటక శాస్త్రవేత్త డా. సి.శైలా మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి యాజమాన్యం రబీలో సాగు చేయదలచిన వేరుశనగ మినుము పెసర మొక్కజొన్నలో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలపై వివరించారు. కార్యక్రమంలో డా.బి. రాజశేఖర్, డా. ఆదిశంకర్, రామకృష్ణ, జ్యోత్స్న, రఘువరన్‌సింగ్, యంగ్ ప్రొఫెషనల్ ఏఈఓ భార్గవ్ రైతులు పాల్గొన్నారు.



పత్తి పంటపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

## కొత్త పోలింగ్ కేంద్రాల నివేదిక ఇవ్వాలి : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 04 ప్రభాతవార్త :** కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలకు తహశీల్దార్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహశీల్దార్లు,ఉప తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించాల్సి ఉండగా రోల్ తయారి, కొత్త పోలింగ్ స్టేషన్ల ప్రతిపానదలపై తహశీల్దార్లకు అవగాహన కల్పించారు. మరణించిన, శాశ్వతంగా తరలిపోయిన ఓటర్ల తొలగింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నోటీస్ జారీ చేయడం, ఫారం 7 భద్రపరచడం విధిగా జరగాలని ఆదేశించారు. ఓటు తొలగించే ముందు ఒకటికి రెండు సార్లు క్రాస్ చెక్ చేసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. డబుల్ ఓట్ విషయంలో సైతం జాగ్రత్తగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త పోలింగ్ స్టేషన్లు, పోలింగ్ స్టేషన్ల పేరు మార్పు చేయుటకు ఇది మంచి తరుణమని అందువల్ల తహశీల్దార్లు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.



సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ధరణి ఫిర్యాదుల పరిష్కారం వేగవంతంగా జరగాలి ..**

ధరణి దరఖాసులపై సమీక్ష నిర్వహిస్తూ తహశీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ మ్యూటేషన్,ఖాతా మర్జింగ్, పెండింగ్ సక్షేషన్ ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ఆర్డీఓ లాగిన్ కు పంపించాలని సూచించారు. ఒక్కో తహశీల్దార్ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఒ.ఆర్.సి ఆమోదించే ముందు తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి జాగ్రత్తగా చూసి పంపించాలని ఆదేశించారు. అడ్డగోలుగా అమోదించి పంపిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రోహిబిటేడ్ ల్యాండ్ పరిష్కరించేటప్పుడు పహాని, సేత్వార్ జాగ్రత్తగా పరిశీలించి సిఫారసు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ ,ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు తదితరుల పాలొన్గన్నారు.

### డీఎస్సీలో జిల్లా టాపర్‌ను

### సత్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



జిల్లా టాపర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్, అక్టోబరు 04 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో తాజాగా విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో పీఈటీ విభాగంలో జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన కాచ్‌వార్ వాసి విద్యాసాగర్‌గౌడ్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకే గురుకుల పీఈటీ, గురుకుల పీడీగా ఇప్పటికే ఉద్యోగాలు సాధించగా తాజాగా డీఎస్సీలో పీఈటీగా మూడో ఉద్యోగం సాధించిన విద్యాసాగర్‌ను ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గ యువత ఉద్యోగాలు సాధించి మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గణేష్‌కుమార్, టౌన్ అధ్యక్షుడు బోయ రవికుమార్, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, కాచ్‌వార్ మదన్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, వెంకటేష్, విశ్వనాథ్, నగేష్, వివేక్ పాల్గొన్నారు.

### గాయత్రీ దేవిగా దుర్గామాత..

**చిన్నచింతకుంట, అక్టోబరు04 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. మండల కేంద్రంలోని గంగాభవాని, స్థానిక శివాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా మాత గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని లాల్‌కోట,పల్లమర్రి, ముచ్చింతల,అప్పంపల్లి, తిరుమలపూర్ తది తర గ్రామాలలో దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. రాత్రివేళల్లో చిన్నారుల కోలాటాలు, మహిళలు బొడ్డెమ్మలతో ఆయాగ్రామాలు భక్తితో పులకరిస్తున్నాయి.



### సిసికుంట తహసీల్దార్‌గా ఎల్లన్న

**చిన్నచింతకుంట, అక్టోబరు 04 ప్రభాతవార్త :** చిన్నచింతకుంట మండల తహసిల్దార్‌గా ఎల్లన్న శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈయన కౌకుంట్ల మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై చిన్నచింతకుంట తహసిల్దార్‌గా రావడం జరిగింది. గతంలో తహసిల్దార్‌గా కృష్ణయ్య విధులు నిర్వహిస్తూ బదిలీపై దేవరకద్ర తహసిల్దార్ వెళ్లారు. ఆయన స్థానంలో తహసీల్దార్‌గా ఎల్లన్న బాధ్యతలు చేపట్టారు.



### నేడు బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపికలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 04 ప్రభాతవార్త :** ఈనెల 14,15 తేదీల్లో వైఎంసి జింఖానా సికింద్రాబాద్ మైదానంలో జరిగే 8వ తెలంగాణ రాష్ట్రస్థాయి పురుషుల మహిళల చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనేందుకు నేడు శనివారం సాయంత్రం 4 గం.లకు మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో జిల్లా బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి నర్సుల హైదర్ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు 8897985455 ని సంప్రదించాలని కోరారు. ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డుతో సంప్రదించాలని పేర్కొన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ జట్లు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

### గాయత్రి దేవిగా అమ్మవారు...

**పాన్‌గల్ అక్టోబర్ 04 ప్రభాతవార్త :** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అమ్మవారు శుక్రవారం గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజారి వాసు శర్మ ఆధ్వర్యంలో కొంకలి సాయిలు ,నారాయణమ్మ ,కొంకలి నరేష్ ,పల్లవి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మణికు మార్ ,సందీప్, కృష్ణ ,రాకేష్, కురుమూర్తి, రమేష్ రావు గ్రామ స్తులు పాల్గొన్నారు.



